ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

షాబాద్, మే 3: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబు యాదవ్, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండలంలోని అప్పారెడ్డిగూడ, మన్‌మర్రి, బోడంపహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల క్రితం తెలంగాణలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు సరఫరా చేశారన్నారు. రైతుబంధు కింద రూ.15వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ గూడూరు సరళ, సహకార సంఘం డైరెక్టర్ నర్సింహులుగౌడ్, మాజీ సర్పంచులు పూజిత, కృష్ణారెడ్డి, దర్శన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సత్యం, జగ్గారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆరీఫ్, యాదయ్య, చెన్నయ్య, యాదిరెడ్డి, లక్ష్మి, నరేశ్, నర్సింహులు, రవి, మల్లేశ్, మునీర్, శివ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



షాబాద్ : అప్పారెడ్డిగూడలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న పార్లమెంట్ ఇన్‌చార్జి రాంబాబుయాదవ్, జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

బీఆర్ఎస్‌కు విశేష ఆదరణ

మొయినాబాద్ : ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపూర్, శ్రీరాంనగర్ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి నర్సింహాగౌడ్, ఉపాధ్యక్షుడు జయవంత్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు రాజు, ఎంఏ రావూఫ్, జిల్లా నాయకులు గణేశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ బిలాల్, బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు పరమేశ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముజ్జు, మీడియా సెల్ మండల అధ్యక్షుడు సుభాష్, నాయకులు కృష్ణమాచారి, రామచందర్, చెన్నయ్యయాదవ్, అంజయ్యగౌడ్, నవీన్‌కుమార్, భిక్షపతిగౌడ్, శంకర్, రమేశ్‌చారి, షాబాద్ ప్రవీణ్, జయవర్ధన్, సందీప్, రాజు పాల్గొన్నారు.

ఈర్లపల్లి, ఎన్మేపల్లి గ్రామాల్లో..

చేవెళ్లరూరల్ : మండల పరిధిలోని ఈర్లపల్లి, ఎన్మేపల్లి, కమ్మెట ఎక్స్ రోడ్డులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన, అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీలో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మర్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, వ్యసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివనీలచింటూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు సులోచ నాఅంజన్‌గౌడ్, స్వర్ణలతాభాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మహేశ్, అబ్దుల్ ఘని, నాయకులు రామాగౌడ్, విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి
చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబుయాదవ్
షాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నేతల ప్రచారం

భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

చేవెళ్లటౌన్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ యువజన విభాగం చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు వెంకటేశ్, మహేశ్, నాయకులు శేరి రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చేవెళ్ల రూరల్ : ఈర్లపల్లి లో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు

చేవెళ్ల రూరల్ : ఎన్మేపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మొయినాబాద్‌లోని శ్రీరాంనగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ప్రచార కరపత్రాలను పంపిణీ చేస్తున్న మండల నాయకులు

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి
ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మంచాల : చిత్తాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, మే 3 : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని అబ్దుల్లాపూర్‌మెట్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త కిషన్‌గౌడ్ అన్నారు. మండలంలోని బండరావిరాల, బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్, అబ్దుల్లాపూర్, తారామతిపేట, బలిజగూడ, కవాడిపల్లి గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలింపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు చక్రవర్తిగౌడ్, బీఆర్ఎస్‌వై మండల ప్రధాకకార్యదర్శి వెంకటేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు కిరణ్‌కుమార్‌గౌడ్, మల్లేశ్, స్వరూపవీరస్వామియాదవ్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, రాజుగౌడ్, మహేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సురేశ్, లక్ష్మీనారాయణ, రవీందర్, జ్ఞానేశ్వర్‌గౌడ్, వెంకటేశ్, బీరప్ప, మధు, రాజుగౌడ్, బాల్‌రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మంచాల : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని చిత్తాపూర్, తిప్పాయిగూడ గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు గౌడ్, చంద్రయ్య, పుల్లారెడ్డి, సికిందర్‌రెడ్డి, బహదూర్, బద్రి నాథ్ గుప్తా, ప్రశాంత్ యాదవ్, మల్లేశ్, శివకుమార్, సత్తయ్య, అంజయ్య, శ్రీశైలం, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం

క్రీడాకారులకు టీషర్ట్‌లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కొత్తూరు, మే 3: క్రీడలతో శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని కొత్తూరు ఎంపీపీ పిన్నింటి మధుసూదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గూడూరులో గూడూరు ప్రీమియం లీగ్‌ను ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లీగ్‌లో పాల్గొనన్ను జట్లకు ఎంపీపీ టీ షర్ట్‌లు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పద్మారావు, మాజీ సర్పంచ్‌లు బ్యాగరి సత్తయ్య, కాట్నరాజు, రవి నాయక్, ఉప సర్పంచ్‌లు దయానంద్‌గుప్తా, మల్లేశ్, నరసింహారెడ్డి, నాయకులు సిద్దుగూడ్, మోదీ దర్శన్, సదానంద్, జయేందర్‌రెడ్డి, రాజు, వెంకటేశ్, రవినాయక్, శ్రీశైలం పాల్గొన్నారు.

అంజన్‌కుమార్ మృతి తీరని లోటు

పెద్దఅంబర్‌పేట, మే 3: సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ అంజన్‌కుమార్ ఆకస్మిక మరణం తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎన్ఆర్ కాలనీలో అంజన్‌కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్, పార్టీ నాయకులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్, వేణుగోపాల్‌చారి, నర్సింహ, యాదగిరి, ప్రసాద్, అరుణ, పుల్లయ్య, నిరంజన్, సైదులు, దేవమ్మ, క్రాంతి, మహేందర్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాగన్‌పల్లి గ్రామంలో ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు

భువనగిరిలో గెలుపు ఖాయం

నాగన్‌పల్లి, తులేకలాన్ గ్రామాల్లో బీఆర్ఎస్ నేతల ప్రచారం

ఇబ్రహీంపట్నంరూరల్, మే 3 : భువనగిరి కోటపైన పార్లమెంట్ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేయటం ఖాయమని బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం మండలపార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు అన్నారు. మండల పరిధిలోని తులేకలాన్, నాగన్‌పల్లి గ్రామాల్లో ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో తులేకలాన్ మాజీ సర్పంచ్ యాదగిరి, బీరప్ప, నాయకులు రాజిరెడ్డి, యాదగిరి, అంజయ్య, నిరంజన్, నర్సింహ, జంగారెడ్డి, వెంకటేష్, రవీందర్, ఆంజనేయులు, ఐలయ్య, సుభాశ్, మహేందర్ తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

పెద్దఅంబర్‌పేట, మే 3 : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారం ఆర్కేనగర్‌లో సిబ్బంది, మహిళా సంఘాలతో కలిసి ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీనియర్ సిటిజన్లకు ఓటు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. వారితో ఓటు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఈ.దశరథ, మున్సిపల్ సిబ్బంది మల్లారెడ్డి, అంజలి, శ్రీశైలం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు ఆత్మగౌరవం

బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బాల్‌రాజ్‌యాదవ్

కొందుర్గు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతున్న బాల్‌రాజ్‌యాదవ్

షాద్‌నగర్, మే3: తెలంగాణ ప్రజల పక్షాన నిలిచే బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎంపీ ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్ ప్రజలను కోరారు. శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో పల్లెలన్నీ పచ్చదనంతో విరజిల్లాయని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై అర్థరహితమైన ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో నిలబెట్టాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలువాలని అన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, రెడ్డి నర్సింహులు, దర్గా రామచంద్రయ్య పాల్గొన్నారు.

కొందుర్గులో విస్తృతంగా ప్రచారం

మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కొందుర్గు మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం టేకులపల్లి, ముట్పూరు, రేగడి చిల్కమర్రి గ్రామాల్లో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణల ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో దర్గా రాంచంద్రయ్య, రెడ్డి నర్సింహులు, శ్రీకాంత్ గౌడ్, సందీప్, మానయ్య, రాజు, ఆంజనేయులు, రామచంద్రారెడ్డి, ఆరీఫ్, హరీశ్వర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వేణుగోపాల్, బందులాల్, బుచ్చయ్య, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తూరు : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌యాద్, ఎమ్మె సత్యనారాయణ

కొత్తూరు : కొత్తూరు మండలలోని కొడిచెర్ల, కొడిచెర్ల తండా, ఖాజాగూడ తండాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా కొత్తూరు మండలాధ్యక్షుడు ఎం. కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారానికి హాజరైన బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌యాదవ్, సత్యనారాయణ మాట్లాడారు.

జాతీయ పార్టీలతో రాష్ట్ర అభివృద్ధి ఏమీ జరుగదని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరిపాలనలో పల్లెలన్నీ అభివృద్ధి బాటలో పయనించాయని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, బీఆర్ఎస్ నాయకుడు యాదగిరి, కౌన్సిలర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్‌లు సంతోశ్‌నాయక్, రాజు, నాయకులు జంగయ్యయాదవ్, శివకుమార్, గోపాల్‌నాయక్, దామోదర్‌రెడ్డి, రాజు, నర్సింహారెడ్డి, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

దేశాన్ని పాలించే సత్తా రాహుల్‌గాంధీకి లేదు

బీజేపీ మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

షాబాద్, మే 3: దేశాన్ని పాలించే సత్తా రాహుల్‌గాంధీకి లేదని చేవెళ్ల బీజేపీ మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. శుక్రవారం రాత్రి షాబాద్ మండల కేంద్రంలో బీజేపీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం కలగానే మిగిలిపోతుందన్నారు. ఆయనకు దేశాన్ని పాలించే అర్హత, హక్కు ఉందా అని ప్రశ్నించారు. చేవెళ్ల ఎంపీగా బరిలో నిలిచిన రంజిత్‌రెడ్డి ఎక్కడి వ్యక్తి అని ప్రశ్నించారు. వలసపక్షి రంజిత్‌రెడ్డి నీళ్లు ఎక్కడ ఉంటే అక్కడి వెళుతాడని ఎద్దేవా చేశారు. అంగన్‌వాడీల్లో గర్భిణులు, చిన్నారులకు పంపిణీ చేసే కోడిగుడ్డ సరఫరాలో అవకతవకలు జరిపి వేల కోట్లు సంపాదించడని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, రాము, క్యామ నారాయణ, మహేందర్, మహేశ్ తదితరులున్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తాం

చేవెళ్ల రూరల్, మే 3 : చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అధిక మెజార్టీలో గెలిపించి చేవెళ్ల అభివృద్ధిలో భాగస్వాములమవుతామని వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన 'నమస్తే తెలింగాణ'తో మాట్లాడుతూ.. బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగి బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. 100 రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అంధకరమే తప్ప అభివృద్ధి జరుగదన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కొత్తూరు, మే 3: ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంజర్లలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. పెంజర్లకు చెందిన గోపయ్య (45) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అతడి శరీరంపై గాయాలు, కాలుపై రక్తగాయాలు ఉన్నాయి. మృతుడి కూతురు పొల్లిపాగ సుప్రజ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తూరు సీఐ నరసింహారావు తెలిపారు. మృతికి కారణాలు తెలుసుకోవడానికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించామని వివరించారు.

నీటి ట్యాంకర్ బోల్తా

కోనాపూర్ గేట్ వద్ద బోల్తాపడిన నీటి ట్యాంకర్

ఆమనగల్లు, మే 3: మండల పరిధిలోని కోనాపూర్ గేట్ వద్ద శుక్రవారం నీటి ట్యాంకర్ బోల్తా పడడంతో డ్రైవర్ నరేశ్‌కు తీవ్రగాలయ్యాయి. రాంనుంతల వైపు నుంచి కోనాపూర్ వెళ్తున్న నీళ్ల ట్యాంకర్ కోనాపూర్ గేట్ వద్ద అదుపుతప్పి తలకిందులుగా పడిపోయింది. డ్రైవర్‌కు తీవ్రగాయాలు కావడంతో గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు.

చోరీ నిందితుడి అరెస్టు

శంషాబాద్ రూరల్, మే 3: గొలుసు చోరీ చేసిన నిందితుడిని ఆర్‌జీఐఏ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ బాలరాజు వివరాల ప్రకారం.. ఏప్రిల్ 28న శంషాబాద్ ఎయిర్‌పోర్టు కాలనీలో కిరాణ స్టోర్ నిర్వాహకురాలు సునీత వద్దకు వచ్చిన యువకుడు వాటర్‌బాటిల్ ఇవ్వలని అడిగి ఆమె మెడలో బంగారు గొలుసు తెంచుకొని పోయాడు. బాధితురా లు ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధ్యాహ్నం ఏపీ 22 ఏడీ 1549 నంబ ర్ బైక్‌పై వచ్చిన యువకుడిని ఆదుపులోకి తీసుకొని విచారణ చేయగా, నేరం ఒప్పుకున్నాడు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్లకు చెందిన చంద్రకాంత్ అమేజాన్‌లో డెలివరీ బాయ్‌గా తేలింది. నిందితుడి నుంచి 3 తులాల గొలుసు స్వా ధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు దర్యా ప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామ రక్ష



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

వనస్థలిపురం, మే 3 : తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి మధుగౌడ్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి సుధీర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను దేశానికే మార్గదర్శకంగా నిలిపిన నాయకుడు కేసీఆర్ అన్నారు. యువకులు బీఆర్ఎస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో చేగోని విఠల్‌గౌడ్, రామకృష్ణ, నిఖిల్, రోహిత్, సంపత్, పవన్, హరీశ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి యువకుల చేరిక

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హరిశ్‌గౌడ్

బండ్లగూడ, మే 3 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత తమ పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎంసీపీఐ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన హరీశ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువ కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ.. చేవెళ్ల లోక్‌సభ నుంచి తొలిసారిగా బీసీకి టికెట్టు రావడం హర్షణీయమన్నారు. అందుకే నాయకులు కార్యకర్తలు అందరూ శ్రమించి బీసీ అభ్యర్థి కాసాని గెలుపుకు కృషి చేయలన్నారు.